## మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్

కలెక్టరేట్, సెప్టెంబర్ 3: పిల్లలు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య సేవ లందించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. 'పోషణ అభియాన్'లో భాగంగా మంగళవారం జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశాన్ని కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించారు. ముందుగా జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం జిల్లాలో పోషణమాసం షెడ్యూల్, కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ఎత్తు, బరువులు తీసి తద్వారా పోషణ లోపం, తీవ్ర పోషణ లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. హాస్టల్స్, స్కూళ్లలో విద్యార్థులకు సైతం రక్తహీనత నిర్ధారణ పరీక్షలు చేయాలని సూచించారు. సివియర్ ఎనిమిక్‌తో బాధపడుతున్న వారిని దవాఖానలో చేర్పించి చికిత్స అందించాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో వినోద్, డీఎంహెచ్‌వో డాక్టర్ వసంతరావు, డీఆర్డీవో శేషాద్రి, డీఏవో అఫ్జల్‌బేగం, డీఎస్ సీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు మీర్జాఫసహత్ అలీబేగ్, సంపత్‌రెడ్డి, డీఎల్‌పీవో రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయాలని రైతుల నిరసన

ముస్తాబాద్, సెప్టెంబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రేషన్‌కార్డు లేని రైతులందరూ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు రాగా, సర్వర్‌డౌన్ పేరుతో అధికారులు గంటల తరబడి వేచి ఉంచుతున్నారని వారు నిరసన తెలిపారు. రుణమాఫీ మార్గదర్శకాలపై వ్యవసాయశాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది పొంతన లేని సమాధానం చెబుతున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.

## బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 3: బద్ది పోచమ్మ అమ్మవారికి మంగళవారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ పురవీధులగుండా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి కల్లు పోసి.. సారె పెట్టి.. బోనాలు సమర్పించారు. పాడిపంట.. పిల్లాపాపలు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రూమ్ టూ రీడ్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 3: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూం టూ రీడ్ పద్ధతిలో విద్యార్థులను కూర్చొబెట్టి చదివిస్తున్నామని హెచ్ఎం ప్రేమలత మంగళవారం తెలిపారు. పాఠశాలలో ఉదయం 11నుంచి 11.30గంటల వరకు రూమ్ టూ రీడ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రవేశమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయులు మహేశ్‌చంద్ర, రమణారెడ్డి, మధుసూదన్, ప్రదీప్‌రెడ్డి విద్యార్థులు ఉన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 3: జిల్లాలోని మధ్యాహ్న భోన కార్మికుల సమస్యలపై ఈ నెల 9న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చే యాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, మీసం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం ఎంఈవో ఆఫీస్‌లో వినతి పత్రం అందజేశారు.


వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 7న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

BOX OFFICE SHIVATHANDAVAME
నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 10.50,2.30,5.50,9.45PM
సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15



సెప్టెంబర్ 5న విడుదల

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్టీసి క్రాస్ రోడ్స్ | రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



4వ వారం

సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP